

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శనివారం 22 నవంబర్ 2025 7 పేజీలు

సూర్య 19వ వసంతంలోకి





# సర్పంచ్ ఎన్నికల్లో..

# బీసీ రిజర్వేషన్లకు రాం..రాం..



- పాత రిజర్వేషన్లతో పోలింగ్
- నిరుత్సాహంలో బీసీ సామాజిక వర్గాలు
- చట్టబద్ధ వ్యవస్థ లేకపోవడమే మూల కారణం
- కాంగ్రెస్ ఇచ్చిన హామీ అమలు ఎక్కడ ?
- పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయం..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

రాష్ట్రంలో జరుగబోయే సర్పంచ్ ఎన్నికలపై బీసీ రిజర్వేషన్ల అంశం మరోసారి రగులుకుంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రభుత్వం ఇవ్వాలనుకున్న... 50% రిజర్వేషన్లు దాటవద్దు అనే నిబంధన ఉండడంతో... ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం పార్టీ పరంగా ఇస్తామని తెలియజేస్తూ... పాత రోటేషన్ రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలను నిర్వహించేందుకు ముందుకు రావడం, బీసీలలో తీవ్ర నిరుత్సాహం, ఆవేదనకు దారితీస్తోంది. గతంలోనే హైకోర్టు, సుప్రీంకోర్టుల తీర్పులు, ఓటర్ల సంఖ్య, జనాభా శాతం, రాజ్యాంగ పరిమితుల పేరుతో బీసీ రిజర్వేషన్లను తగ్గించగా... ప్రస్తుత పరిస్థితి కూడా దానికి కొనసాగింపుగానే కనిపిస్తోంది. 2లో

### పేదల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేసిన

## ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి
- కులాస్‌పూర్ పెద్ద చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే



**సూర్య ఇందూరు**

తెలంగాణ రాష్ట్రంలోనే కాదు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా పేదల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. మోపాల్ మండలం కులాస్‌పూర్ పెద్ద చెరువులో చేప పిల్లలను రాష్ట్ర మత్స్యశాఖ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చేతుల మీదగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గంగపుత్రుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం (మిగతా 2లో)

## డొంకేశ్వర్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- తహసీల్దార్ కార్యాలయం, రైతు వేదిక, కొనుగోలు కేంద్రం సందర్శన
- భూభారతి దరఖాస్తులపై సమీక్ష
- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పెండింగ్ ఆర్జీలపై ఆరా

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

డొంకేశ్వర్ మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.



తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియకు అనుగుణంగా ఆన్ లైన్లో అన్ని అంశాలను అప్లోడ్ చేశారా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించాలని అన్నారు. తిరస్కరణకు (మిగతా 2లో)

# సర్పంచ్ ఎన్నికల్లో... బీసీ రిజర్వేషన్లకు రాం...రాం....

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** గ్రామీణ పాలనలో ముఖ్య పాత్ర పోషించే బీసీ వర్గాల రాజకీయ పాల్గొనడం తగ్గిపోవడం, యువతలో ఉత్సాహం సడలిపోవడం గ్రామ స్థాయి అభివృద్ధి వ్యవస్థను ప్రభావితం చేసే అంశంగా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా, సర్పంచ్ పోస్టుల్లో బీసీ రిజర్వేషన్లు తగ్గిపోవడంతో స్థానికంగా బలమైన సామాజిక వర్గాల మధ్య పోటీ పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీసీ అభ్యర్థులు జనరల్ విభాగంలో పోటీ చేయాల్సి రావడం వల్ల విజయం సాధించడం క్లిష్టమవుతుందని సామాజిక సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇంకా, రాబోయే ఎన్నికల్లో పాత రిజర్వేషన్లను అమలు చేయడంవల్ల రాజకీయంగా ఎవరికీ ఎంతవరకు లాభనష్టాలు ఉంటాయన్న చర్చ గట్టిగా వినిపిస్తోంది. జనాభా దృష్ట్యా బీసీలు అధికంగా ఉన్న మండలాలు, గ్రామాల్లో, కొత్త రిజర్వేషన్ రోటేషన్ అమలు అయితే ఎన్నికల సమీకరణాలు పూర్తిగా మారేవి. కానీ పాత




రిజర్వేషన్ అమలు వల్ల కొందరు బలమైన అభ్యర్థులకు అవకాశం దక్కుతుండగా, బీసీ అభ్యర్థుల అవకాశం గణనీయంగా క్షీణించబోతోందన్న అభిప్రాయం ఉంది. ఇది ఏ పార్టీకి నేరుగా లాభం%-%నష్టం అనే కోణంలో కాకుండా, మొత్తం బీసీ వర్గానికి ప్రతికూలంగా మారే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో బీసీ రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామని, స్థానిక సంస్థల్లో తగిన ప్రతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంలో ఆ హామీ అమలు కానట్లు కనిపించడం బీసీ వర్గాల్లో అసంతృప్తికి దారి తీస్తోంది. ప్రభుత్వం చట్టబద్ధంగా రిజర్వేషన్లను పెంచేందుకు, ప్రత్యేక అధ్యయనాలు, జనాభా డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ, ప్రస్తుత ఎన్నికలకు అది సాధ్యం కాలేకపోవడం పెద్ద లోటుగా కనిపిస్తోంది. బీసీ సంఘాలు, సామాజిక సంస్థలుపార్టీల పరంగా కాకుండాు సరైన చట్టపరమైన వ్యవస్థను అమలు చేసి, రిజర్వేషన్లు శాశ్వతంగా భద్రపరచాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రాంతీయ స్వరాలు, సామాజిక ఉద్యమాలు, న్యాయపరమైన సవాళ్ల మధ్య సర్పంచ్ ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో... బీసీల రాజకీయ భాగస్వామ్యం, స్థానిక పాలనలో వారి పాత్ర, రిజర్వేషన్ వ్యవస్థలో ఉన్న శాశ్వత సమస్యలు మళ్లీ హాట్‌టాపిక్‌గా మారాయి. ఎన్నికలు పూర్తయ్యాక కూడా ఈ చర్చలు ఆగేలా లేవు. బీసీలకు హక్కు వచ్చిన రిజర్వేషన్లను చట్టబద్ధం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సామాజిక వర్గాలు గట్టిగా కోరుతున్నాయి.

# పేదల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**(మొదటి పేజి తరువాయి)**

100% సబ్సిడీపై చేప పిల్లలను అందిస్తోంది. చెరువులను శుభ్రంగా ఉంచడం,కాలుష్యం లేకుండా సంరక్షించడం గంగపుత్రుల కీలక బాధ్యత అని సూచించారు. చెరువుల్లో పెంచిన చేపలను మార్కెట్‌లో అమ్ముకోవడం ద్వారా గంగపుత్రులకు మంచి లాభాలు వస్తాయని అన్నారు.అలాగే సంవత్సరానికి మూడు సార్లు గంగపుత్రులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి,వారికి లైసెన్సులు జారీ చేయాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు.బీసీల రిజర్వేషన్లపై స్పష్టం.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ ఇచ్చింది. అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం బీసీలకు వ్యతిరేక దృక్పథంతో వ్యవహరిస్తోంది అని మండిపడ్డారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ఇచ్చి పోటీలో దింపుతామని స్పష్టం చేశారు.మహిళల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఉచిత రేషన్ బియ్యం,ఉచిత రేషన్ కార్డ్,ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరా శక్తి క్యాంటీన్లు వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.బీజేపీ%-%బీఆర్ఎస్ ఒకటే: భూపతిరెడ్డి.. బీజేపీ%-%బీఆర్ఎస్ రెండు పార్టీలు కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి ఒకటయ్యాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కూడా ఈ రెండు పార్టీలు కలిసి ప్రచారం చేశాయి.కానీ ప్రజలు కాంగ్రెస్ వైపు నిలబడి అభ్యర్థిని గెలిపించారు అని చెప్పారు.కులాస్‌పూర్ చెరువుకు టూరిజం రూపకల్పన. కులాస్‌పూర్ చెరువును పర్యాటక స్థలంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. చెరువులో దిగేందుకు మెట్లు,గట్టు పక్కన ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్,ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి,మండల తహసీల్దార్, మత్స్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డొంకేశ్వర్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**(మొదటి పేజి తరువాయి)**

గుర్రైన దరఖాస్తులకు సంబంధించి, స్పష్టమైన కారణాలను పేర్కొనాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక ప్రక్రియను చేపడుతున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. గడువు లోపు ఎస్.ఐ.ఆర్ పూర్తి చేయాలని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మంజూరీలపై ఆరా తీశారు. దరఖాస్తులు అందిన వెంటనే అర్హులైన వారిని గుర్తిస్తూ వెంటవెంటనే మంజూరీ జాబితాలు పంపాలని ఆదేశించారు. ఆధార్ అవసరం అయిన విద్యార్థులకు జనన ధృవీకరణ పత్రాలను సత్వరమే మంజూరు చేయాలని అన్నారు. అనంతరం కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం సేకరణ తీరును పరిశీలించారు. ఇంకనూ పది శాతం వరకు వరి కోతలు మిగిలి ఉన్నాయని నిర్వాహకులు తెలుపగా, రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు. మిల్లుల వద్ద దొడ్డు రకం ధాన్యం సైతం సకాలంలో దిగుమతి చేసుకునేలా చూడాలని, ఒకవేళ ఎక్కడైనా అన్ లోడింగ్ చేసుకోకపోతే నేరుగా తన దృష్టికి తేవాలని కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. రైతులు ఇబ్బందులు పడకుండా, సకాలంలో ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని, తద్వారా రైతుల ఖాతాలలో వెంటనే బిల్లులు జమ అవుతాయని అన్నారు. కాగా, రైతు వేదికను సందర్శించిన సందర్భంగా కలెక్టర్ స్థానిక రైతులతో భేటీ అయ్యారు. ధాన్యం అమ్మకాల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అని ఆరా తీయగా, అలాంటిదేమీ లేదని ధాన్యం అమ్మకాలు సాఫీగా జరిగాయని రైతులు తెలిపారు. వరితో పోలిస్తే అధిక ఆదాయాన్ని అందించే ఆయిల్ పామ్ పంట సాగుపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని గుర్తు చేశారు. రబీ సీజన్ కు సంబంధించి కూడా రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ నరేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ తదితరులు ఉన్నారు.

# మహిళా సమైక్య సంఘాల పనితీరు భేష్

**సూర్య- బిక్కనూర్**

మండల మహిళా సమైక్య సంఘాల పనితీరు సంతృప్తికరంగా ఉందని,జార్ఖండ్, ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర, జమ్ము కాశ్మీర్ ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాల మహిళా సమైక్య సభ్యులు చెప్పారు. శుక్రవారం స్థానిక ఐకెపి కార్యాలయాన్ని సందర్శించి మహిళా సమైక్య సభ్యుల పనితీరును పరిశీలించారు. పుస్తకాల ఆడిట్, రుణాల రికవరీ, రుణాల అందజేత, వయోజన విద్యపై మహిళా సమైక్య సభ్యులు పట్టు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా సమైక్య సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య మండల



అధ్యక్షురాలు రాజమణి, ఐకెపి ఏపిఎం సాయిలు, వివోఏలు, సీసీలు మహిళా సమైక్య సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వయవృద్ధుల అనుభవం సమాజా నిర్మాణానికి వారి సేవలు అవసరం

**- జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధివయోవృద్ధుల అనుభవం, జ్ఞానం, విలువలు సమాజ నిర్మాణానికి అత్యంత ప్రాముఖ్యమని, వారికి గౌరవం, ఆరోగ్యం, భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.అంతర్జాతీయ వయోవృద్ధులు దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. మహిళలు, పిల్లలు, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం %-2025 మన ఆకాంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు" అనే దీమ్ తో జిల్లా కేంద్రం లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల అనుభవం, జ్ఞానం, విలువలు సమాజ నిర్మాణానికి అత్యంత ప్రాముఖ్యమని, వారికి గౌరవం, ఆరోగ్యం, భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వము అమలు చేస్తున్న వివిధ పథకాల పై ఆయన వివరించారు. సమాజానికి అనుభవం, ధర్మం, విలువల ప్రతి రూపమని, వారి ఆరోగ్యం, భద్రత, గౌరవం ప్రభుత్వం సమాజం ఉమ్మడిగా కాపాడాల్సిన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సంవత్సరం థీమ్ "%ాశ్రీనవతీ్రావతీంశీఅం ణతీఱజఱఅన్ర వాశీఝ్రీ డ +శ్రీశీఝ్రీ-ాషఙఱశీఅ -% మన ఆకాంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు" వయోవృద్ధుల పాత్రను ప్రపంచవ్యాప్తంగా ఉన్నతంగా ప్రతిబింబిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వయోవృద్ధులకు వివిధ రకాల క్రీడలలో గెలుపొందిన వారికి మెమోంటోలు అందించారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో %ఎషశీ% ప్రమీల , రెడ్ క్రాస్ సొసైటీ రాజన్న, తహసిల్దార్ జనార్ధన్, మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ రాజేశ్వర రావ్, విఠల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ , వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం.

**సూర్య కామారెడ్డి టౌన్**





పల్వంచ మండలంలోని భవానిపేట గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం సమయంలో షార్ట్ సర్క్యూర్ తో ఇల్లు దగ్ధం కావడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే భవానిపేట గ్రామంలో కర్రోల్ల రేణుక నివసించేటువంటి నివాసంలో మీటర్లలో షార్ట్ సర్క్యూట్లు తో ఈ సంఘటన జరిగింది, వెంటనే ఫైర్ స్టేషన్కు ఫోన్ చేయడంతో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పడం జరిగింది, అదృష్టవశాత్తు ఆ ఇంట్లో ఎవరూ లేకపోవడం గ్రామంలోని కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనలో ఇంట్లో ఉన్న వస్తువులు ఫ్రిడ్జ్ బట్టలు ఇల్లు లోపటి పైభాగం లోని కర్రలు అన్ని కాలిపోయాయి. ఆ యొక్క రూమ్ లో నివసించే కర్రోల రేణుకని అందరూ పరామర్శించి ఓదార్చారు ప్రభుత్వము ఆదుకోవాలని వారు కోరారు.

# ఫైనాన్స్ సీజర్స్ అంటూ నకిలీ ముఠా గుట్టురట్టు.?

**సూర్య కామారెడ్డి టౌన్**



శుక్రవారం రోజున మధ్యాహ్నం సమయంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో నకిలీ ఫైనాన్స్ సీజర్ల ముఠా హల్చల్ చేసింది.! చివరికి పోలీసులకి అప్పగించిన వాహనదారుల యజమానులు మహేంద్ర ఫైనాన్స్ లో సీజర్లమంటూ వాహనదారుల వద్దకి వెళ్లి వాహనాలని సీజ్ చేస్తున్న నలుగురు నకిలీ సీజర్లు ను పట్టణ పోలీసులు పట్టుకున్నారు, వాహనదారులు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడంతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు. యజమాని వాహనంపై ఉన్నటువంటి లోను మొత్తాన్ని క్లియర్ చేసి ఎన్ఓసి తీసుకోవడం జరిగింది, తిరిగి మళ్ళీ ఫైనాన్స్ డ్యూటీ ఉంది మీరు చెల్లించలేదు మీ వాహనాన్ని సీజ్ చేస్తున్నాం అన్నారు, దీనితో యజమానికి డౌట్ వచ్చి నకిలీ సీజర్లని పోలీసులకి అప్పగించిన వాహనదారులు.

# అంగన్‌వాడీ టీచర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

**- సిడిపిఓ స్వరూప రాణి అడిషనల్ సిడిపిఓ ప్రసన్న**

**సూర్య ఎల్లారెడ్డి**



అంగన్‌వాడీ టీచర్లు తమ విధినిర్వహణను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని సిడిపిఓ స్వరూప రాణి, అడిషనల్ సి డి పి ఓ ప్రసన్న అన్నారు ఎల్లారెడ్డి ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం 4 మండలాల అంగన్వాడీ టీచర్లతో పట్టణ కేంద్రంలోని వర్తక సంఘం భవనంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ఎల్లారెడ్డి సిడిపిఓ స్వరూప రాణి, అడిషనల్ సిడిపిఓ ప్రసన్న మాట్లాడారు వారు మాట్లాడుతూ. అంగన్‌వాడీ టీచర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి అంగన్‌వాడీ టీచర్లు తమ విధినిర్వహణను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కోరారు నాగిరెడ్డి పేట, గాంధారి, లింగంపేట్, మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు హాజరైనారు నాలుగు మండలాల అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు సరైన పోషణతో పాటు సరైన విద్యాబోధన చేస్తే శారీరకంగా, మానసికంగా ఎదుగుతారన్నారు. తక్కువ ఖర్చుతో ఆటవస్తులను తయారు చేసి వాటి ద్వారా విద్యా బోధన చేస్తే పిల్లలు త్వరగా నేర్చుకోగలుగుతారన్నారు. అంగన్‌వాడీ టీచర్లు ఎప్పటికప్పుడు పిల్లల మానసిక శారీరక ఎదుగుదలపై దృష్టి సారించాలని సూచించారు. అంగన్‌వాడీలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల సూపర్‌వైజర్లు హారతి, లతా, ఈశ్వరి, భారతి, వినోదిని, వైష్ణవి, స్వప్న తోపాటు తదితర మండలాల ,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పార్కిన్సన్ వ్యాధిని తొలి దశలోనేవ్యాధిని చిన్న చిన్న శాస్త్ర చికిత్సల ద్వారా నయం చేయొచ్చు

**- యశోద హాస్పిటల్ వైద్యులు డా. బర్గోహైన్ వెల్లడి...**

**సూర్య ఇందూరు**




పార్కిన్సన్ వ్యాధిని తొలి దశలో మందుల ద్వారా నయం చేయవ చ్చని వ్యాధి ముదిరితే డీప్ బ్రెయిన్ స్టిములేషన్ అనే శస్త్ర చికిత్స ద్వారా నియంత్రించవచ్చని యశోద ఆసుపత్రి వైద్యులు డా.బర్గోహైన్ తెలిపారు.శు క్రవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ... డిబి ఎస్ ద్వారా రోగుల జీవితం మెరుగుపడుతుం దన్నారు.పార్కిన్సన్ వ్యాధి అనేది ఒక ప్రగతిశీల మెదడు వ్యాధి అని ఇది లక్షలాదిమందిని ప్రభావితం చేస్తుందన్నారు. భారతదేశంలో పార్కిన్సన్ వ్యాధి యొక్క వ్యాప్తి ప్రతి లక్ష జనాభాకు 15 నుండి 43 కేసుల మధ్య ఉంటుందని అంచనా వేశారు. జీవన దీర్ఘత్వం పెరుగుతుండడంతో పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందన్నారు.డి బి ఎస్ ద్వారా దిర్ఘకాలిక వ్యాధులైన రక్తపోటు, మధుమేహం లాంటి వ్యాధులను అరికట్ట వచ్చాన్నారు.డిబిఎస్ మెదడులో రెండు వైపులా చికిత్స చేయగలదని,ఇది రెండు అవయవాలపై ప్రభావం చూపే రోగులకు లాభదాయాకమన్నారు.ఈ సమావేశంలో వైద్యులు ప్రసాద్,రుక్మిణి లు పాల్గొన్నారు.

## "అన్‌సంగ్ గురు అవార్డు" అందుకున్న నాగరాజు

**సూర్య ఇందూర్**



భారత ఫుట్‌బాల్‌లో గ్రాస్‌రూట్ స్థాయిలో యువ క్రీడాకారులను తీర్చిదిద్దడంలో చూపిన విశేష సేవలకు గుర్తింపుగా, ఫెడరేషన్ ఆఫ్ ఫుట్‌బాల్ కోచెస్ ఇన్ ఇండియా (FFCI) నుండి "Unsung Guru Award" అందుకున్న కోచ్ నాగరాజు, ఈ ప్రతిష్టాత్మక అవార్డు లభించిన సందర్భంగా ఈరోజు డాక్టర్ కవిత రెడ్డి ఫుట్బాల్ అకాడమీ ఫౌండర్ (DKRFA) డాక్టర్ కవితా రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసా రు.ఈ సందర్భంగా నాగరాజు అవార్డు పై డాక్టర్ కవితా రెడ్డి అభినందన లు తెలియజేశారు. ఫుట్‌బాల్ అభివృద్ధి, గ్రామీణ ప్రతిభను వెలికితీయడం, కోచ్‌ల పాత్ర, యువతను క్రీడల వైపు దారి చూపడం వంటి అంశాలపై ఇద్దరూ చర్చించారు.అవార్డు పొందిన ఆనందాన్ని వ్యక్తం చేసిన నాగరాజు, భారత ఫుట్‌బాల్ అభివృద్ధి కోసం మరింత సేవ చేయాలనే సంకల్పాన్ని తెలియజేశారు.

## జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులివ్వాలి

**– ఇండ్లస్థలాలు కేటాయించి, దాడుల నుంచి రక్షణకు చట్టం చేయాలి**

**టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో వినతి**

**సూర్య ఇందూర్**



జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు తీరిపోయి ఏడాదిన్నర గడుస్తున్నా ఇంకా స్టిక్కర్లతో కొనసాగిస్తున్నారని వాటి స్థానంలో కొత్త కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ప్రతినిధులు కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో అక్రిడేషన్ కమిటీలు వేసి వెంటనే కొత్తవి జారీ చేయాలని డిమాండ్ చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ హడ్ హక్ కమిటీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నిజామాబాద్ కలెక్టరేట్లో శు క్రవారం అడిషనల్ కలెక్టర్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రాలతో పాటు నియోజకవర్గ కేంద్రాల్లో, మండలాల్లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. నిత్యం ఒత్తిడితో విధులు నిర్వర్తించే జర్నలిస్టులకు ఎలాంటి కొర్రీలు లేకుండా ప్రయివేటు, కార్పోరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వాస్తవాలు వెగులులోకి తెస్తున్నజర్నలిస్టులపై ఈ మధ్య కాలంలో దాడులు పెరుగుతున్నాయని.. అక్రమ కేసులు పరిపాటిగా మారాయని వాటిని నివారించేందుకు జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు రాంచందర్, ఎం.భాస్కర్, కె.వెంకటేశ్, ఎం.మధు, ఏ.అనిత, పరమేశ్వర్, రాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం

**-ఎస్సై కే.సందీప్**

**సూర్య,భీమ్‌గల్**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత కీలకమని, ప్రతి ఓటరు స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకోవాలని ఎస్సై కే.సందీప్ అన్నారు. మండలంలోని మెండోరా,బాబానగర్ గ్రామంలో ఉన్న పోలింగ్ లోకేషన్స్,స్టేషన్లు, అక్కడి సదుపాయాలు,భద్రత ఏర్పాట్లు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే గ్రామపంచాయితి ఎన్నికలు శాంతియుతంగా , స్వేచ్ఛగా జరిగేలా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎవరైన డబ్బు,మద్యం,బహుమతి లేదా ప్రలోభాలకు గురిచేసి ఓటు వేయమని అడిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ ఎస్సై పేర్కొన్నారు.




## ఉపాధ్యాయులు విద్యార్థుల విద్య స్థితిగతులపై దృష్టి సారించాలి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల విద్య స్థితిగతులపై ప్రత్యేక దృష్టి సారించాలని, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి చెప్పారు. శుక్రవారం మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి అన్ని రకాలుగా ప్రోత్సహించి మెరుగైన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రసూన దేవి,రాష్ట్ర ఏఎంఓ శ్రీనాథ్ సిఆర్పి ఈశ్వర్, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలి

**సూర్య- బిక్కనూర్**



ప్రతి ఒక్కరికి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని, ఇంచార్జి జిల్లా వైద్యా శాఖ అధికారి డాక్టర్ విద్య సూచించారు. శుక్రవారం ఫ్రైడే డ్రై డే సందర్భంగా వైద్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, నీటి నిల్వల వల్ల దోమలు వృద్ధి చెంది ప్రమాదకరమైన వ్యాధులు వ్యాప్తి చెందుతాయని సూచించారు. ఆరోగ్య సిబ్బంది సలహాలను ప్రజలు తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, సూపర్వైజర్లు రాజమణి, సువర్ణ, హెల్త్ అధికారి సతీష్, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, ఏఎన్ఎంలు హేమలత, మాధవి, మంజుల, శ్యామల, ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

**సూర్య- బిక్కనూరు**




ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని జంగంపల్లిలో ముదిరాజుల జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముదిరాజ్ సంఘ ఉపాధ్యక్షుడు పున్న రాజేశ్వర్ మాట్లాడుతూ, జనాభా ప్రాతిపాదికంగా అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎలక్షన్లలో పెద్ద ఎత్తున సీట్లు కేటాయించాలన్నారు. అనంతరం జిల్లా ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు గజ్జెల బిక్షపతి మాట్లాడుతూ ముదిరా జులకు అన్ని గ్రామాలలో మత్స్యకార సహకార సంఘాలు ప్రభుత్వం ఏర్పా టు చేయాలని,వాటిలో ముదిరాజులకు సభ్యత్వాలు కల్పించాలని కోరారు. ముదిరాజులను బిసి–డి నుంచి బిసి ఏ కు వెంటనే మార్చి ప్రభుత్వం హామీ నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంద రమేష్, జంగంపల్లి ముదిరాజ్ అధ్యక్షుడు సిద్దయ్య, రమేష్ తోపాటు పెద్ద ఎత్తున ముదిరాజులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

**సూర్య మోపాల్**

మోపాల్ మండలంలో రైతు ఆత్మ హత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కంజర గ్రామానికి చెందిన రైతు మిద్దె ప్రశాంత్ (35)తనకున్న రెండెక రాలతో పాటు మరో రెండెకరాలు కౌలుకు తీసుకోని వ్యవసాయం చేస్తున్నాడు. ఆర్థిక సమస్యలతో గత కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో పొలం వద్ద పురుగుల మందు తాగాడు. అంతకు ముందు ఈ విషయాన్ని తన బంధువుకు ఫోన్ చేసి చెప్పి చరవాణి స్విచ్ ఆఫ్ చేసారు. ఈ సమాచారాన్ని సదరు వ్యక్తి కుటుంబ సభ్యులకు తెలపగా వారు ఎంత వెతికిన ఆచూకీ లభించలేదు. చివరకు పోలీసులను ఆశ్రయించి విషయం తెలుపగా ఫోన్ లోకేషన్ ఆధారంగా ప్రశాంత్ ఉన్న ప్రదేశాన్ని గుర్తించారు. ఘటనా స్థలానికి చేరుకోగా అప్పటికే అపస్మారక స్థితిలోకి వెళ్లిన రైతును చికిత్స నిమిత్తం అస్పత్రికి తీసుకెళ్లగా మృతి చెందాడు. మృతుడికి తల్లి గంగామణి, భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కమ్మర్ పల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి**

సూర్య కమ్మర్ పల్లి



కమ్మర్ పల్లి మండలం నర్సాపూర్ గ్రామంలో గ్రామస్తులతో వివిధ అంశాలపై ఎస్ఐ జి.అనిల్ రెడ్డి శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో ఎస్ఐ అనిల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అలాగే యువత గంజాయి,మత్తు పదార్థాలకు,ఇతర చెడు అలవాటు కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామంలో ఎవరైనా పేకాట ఆడితే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.సెల్ ఫోన్ లో వచ్చే ఫేక్ సమాచారం,వాట్సాప్ సమాచారం, క్లోనింగ్ వీడియోస్,వాయిస్ పై చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు తిరిగితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని,18 సంవత్సరాలు నిండని పిల్లలకు బైకులు ఇవ్వవద్దని,గ్రామంలో పాత ఫోన్లు కొంటామని వచ్చిన వ్యక్తులకు ఫోన్లు అమ్మవద్దని అన్నారు. సైబర్ నేరాల పట్ల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గ్రామంలో ఎవరైనా గంజాయి అమ్మిన, కొన్న వారి పై కఠిన చర్యలు కచ్చితంగా తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటి గణేష్,క్యాషియర్ కట్ట రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సంజీవ్,గ్రామ కార్యదర్శి జులేఖ,యసం మోహన్,లక్కం శ్రీకాంత్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి ద్రోహం చేసి పోహినంత మాత్రన బిఆర్ఎస్ పార్టీ ఖాళీ కాదు

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్**

సూర్య,లింగంపేట్



కొందరు పార్టీకి ద్రోహం చేసి పోహినంత మాత్రన బిఆర్ఎస్ పార్టీ ఖాళీ కాదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్ అన్నారు. ఆయన శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఆదేశానుసారం లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలోని కార్యకర్తలకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.కార్యకర్తల కోరిక మేరకు బిఆర్ఎస్ పార్టీ నూతన గ్రామ అధ్యక్షుడిగా మూనావత్ విఠల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కడు పోతే బిఆర్ఎస్ పార్టీలో 100 మంది చేరి రెట్టింపు ఉత్సాహంతో బిఆర్ఎస్ పార్టీకి బలం చేకూరుతుందని దీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి,కాస సిద్ధి రాములు, కమ్మరి అనిల్,సబ్బిడి అనిల్,సంజీవులు, సాయిలు,శివయ్య,నల్ల పోచయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం ప్రారంభం

**-ప్రతి సంవత్సరం సుమారు రెండు నెలలు “అన్న ప్రసాదం” కొనసాగుతుంది**

సూర్య కామారెడ్డి టౌన్



శుక్రవారం రోజున కామారెడ్డి పట్టణంలోని హరి హర పుత్ర అయ్యప్ప పుణ్యక్షేత్రంలో ప్రతి సంవత్సరం మాలధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ అన్నదానము జరుగును, అదేవిధంగా సంవత్సరము శుక్రవారం రోజున అయ్యప్ప స్వామి అన్న ప్రసాద ట్రస్టు ద్వారా ప్రారంభించారు. 21-11-2025 శుక్రవారం రోజు నుండి తేదీ 14-01-2026 వరకు అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈరోజు అయ్యప్ప స్వామి వారి మండల పూజా మహోత్సవములు మొదటి రోజు స్వామివారి కార్యక్రమం మరియు 36వ మండల పూజ మహోత్సవం మహా చండీయాగం నిత్య అన్నదానం కార్యక్రమం అయ్యప్ప స్వాములకు జరుపబడును ఇట్టి కార్యక్రమము స్వామి అయ్యప్ప సేవా సంఘం మరియు అయ్యప్ప సేవా సమితి వారు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో కైలా శ్రీనివాసరావు ఆలయ కమిటీ అధ్యక్షులు నస్కంటి శ్రీనివాస్ కార్యదర్శి గోనే శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నం రమేష్ అన్న ప్రసాద్ సేవా సమితి అధ్యక్షులు విశ్వనాథుల రాజేందర్ కూర శ్రీనివాస్ పబ్బ వేణు పంపరు లక్ష్మణ్ మోర్తూరు శ్రీనివాస్ మొగిలిపల్లి భూమేష్ నీలరాజు యాద అంజయ్య నర్సింలు నక్క శ్రీనివాస్, వెంకటేష్ శ్రీనివాస్ అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# 27, 28నకామారెడ్డి జిల్లాలో కవిత జనం బాట

**- కామారెడ్డి జిల్లా తెలంగాణ జాగృతి చైర్మన్ సంపత్ గౌడ్**

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



ఈనెల 27, 28 తేదీలలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత జనం బాట కార్యక్రమాలు కామారెడ్డి జిల్లాలో నిర్వహిస్తున్నామని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు సంపత్ గౌడ్ తదితరులు తెలిపారు. శుక్రవారం కామారెడ్డిలో విలేకరులతో మాట్లాడారు. 27న నిజాంసాగర్ మండలం నుండి బాన్సువాడ జుక్కల్ ఎల్లారెడ్డి కామారెడ్డి నియోజకవర్గాల్లో జనం బాట కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యల ను ఎమ్మెల్సీ కవిత స్వయంగా తెలుసుకుంటారని జాగృతి జిల్లా ప్రతినిధులు తెలిపారు. 28 న కామారెడ్డి జిల్లా కేంద్రంలో మేధావులతో సమావేశం ఉంటుందని సంపత్ గౌడ్ తదితరులు తెలిపారు. జనం బాట కార్యక్రమాన్ని అభిమానులు కార్యకర్తలు ప్రజలు విజయవంతం చేయాలని సంపత్ గౌడ్ కోరారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

**-కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శోభారాణి**

సూర్య,లింగంపేట్



విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శోభారాణి ఉపాధ్యాయులకు సూచించారు.ఆమె శుక్రవారం లింగంపేట్ బాలికలు ఉన్నత పాఠశాల సమావేశానికి హాజరైనారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.విద్యార్థులకు లైబ్రరీ పీరియడ్ కేటాయించి పఠణ నైపుణ్యం పెంపొందించాలని పేర్కొన్నారు.గణితంలో చతుర్విధ ప్రక్రియలు విద్యార్థులందరికి వచ్చే విధంగా చూడాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులు డిఎస్ఎఫ్ ఆర్ఎస్ అటెండెన్స్ తీసుకొని విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు. వివిధ పాఠశాలలో యఎస్.ఏ1 పరీక్ష ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అత్యవసర పిల్లలను గుర్తించి ప్రశస్థి ఆప్ లో నమోదు చేయాలన్నారు.వివిధ బోధన పద్ధతుతో విద్యార్థుల అభ్యాసాన్ని సులభతరం చేయాలన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా విద్యార్థులకు అభ్యాసన ఆసక్తి కలిగించి డ్రాప్ అవుట్ తగ్గించాలన్నారు. మధ్యాహ్న భోజనం పై ప్రతిరోజు పర్యవేక్షణ నిర్వహించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పెండింగ్లో ఉన్న ఆన్లైన్ వరకు పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ దత్తు రాజు,ఆర్పీలు సత్యనారాయణ, అశ్విని, ప్రధానోపాధ్యాయులు రాములు,రజిని ప్రియ, మంజుల, సుజాత, కృష్ణ,గోవర్ధన్ లాల్,దామోదర్, ఉపాధ్యాయులు ప్రసన్న లక్ష్మి,పద్మ, రజిని, స్వప్న, అనిల్,కౌశిక్,అమరేశ్వరి, వరలక్ష్మి,జ్యోతి,సాయి చందన, సౌమ్య, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కు విశేష స్పందన

సూర్య,లింగంపేట్



హైదరాబాద్ మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య నిపుణులచే నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపుకు విశేష స్పందన లభించిందని లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ ఉచిత క్యాంపులో 250 మందికి బీపీ,షుగర్,పరీక్షలతోపాటు మొకాల, నడుము నొప్పులకు,దగ్గు దమ్ము, జ్వరం, ఆయసం, తలనొప్పి, వ్యాధులకు ఉచిత మందులు పంపిణీ చేసారు.అవసరం ఉన్నవారికి రక్త పరీక్షలు, ఎక్రేలు,స్కానింగ్ లు,ఎమ్మారై స్కానింగ్ లు, నిర్వహించి ఆపరేషన్ ఉన్న వారికి ఆస్పత్రికి తీసుకువెళ్లి ఉచిత ఆపరేషన్ నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు.ఇట్టి అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉచిత మెగా క్యాంపులో హైదరాబాద్ మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ వైద్య నిపుణులు, కాంగ్రెస్ నాయకులు శంకర్ గౌడ్,వాహబ్,వంజరి ఎల్లమయ్య,దురిశెట్టి అశోక్,నగేష్,సాయికుమార్, ప్రసాద్ గౌడ్,సుప్పాల రాజు,కౌడ రవి,బైరయ్య, ఏదుల్,పాషా,శివలాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఆర్థిక సాయం

సూర్య- నవీపేట్



అభంగపట్నం ప్రభుత్వ పాఠశాలలో 6 తరగతి చదువుతున్న విద్యార్థిని కుటుంబానికి పాఠశాల ఉపాధ్యాయులు 4 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని శుక్రవారం అందించారు. ఉపాధ్యాయులు తెలిపిన వివరాల ప్రకారం. అభంగపట్నం ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ పక్కన అదే గ్రామానికి చెందిన సతీష్ బార్బర్ షాప్ ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఆ యొక్క షాపు ప్రమాదవశాత్తు గత ఆదివారం విద్యుత్ ఘాతనికి గురై పూర్తిగా దగ్ధం అయ్యింది. విషయం తెలుసుకున్న ఉపాధ్యా యులు ఆ యొక్క షాప్ పాఠశాలలో 6 తరగతి చదువుతున్న యోగిత వాళ్లది కావడంతో పాఠశాల ఉపాధ్యాయులు తమ వంతు సహాయంగా 4 వేల రూపాయల హార్ధిక సాయాన్ని యోగిత తండ్రి సతీష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లేష్, కోటేశ్వర్ రావు, గోపికల, రాజేంద్ర ప్రసాద్, రవీందర్ రెడ్డి, సంజీవ్, అనిల్ కుమార్, వసంతి పాల్గొన్నారు.

# జాతరకు ముస్తాబైన పడగల్ ఆది మల్లన్న

సూర్య వేల్పూర్



ప్రతి ఏడు పడగల్ గ్రామంలో నిర్వహించే ఆది మల్లన్న జాతరకు దేవాలయం ముస్తాబు అయింది. నిజామాబాద్ జిల్లా నే కాకుండా చుట్టు పక్కల జిల్లాల నుండి కూడా ఇట్టి జాతరకు విచ్చేసి తమ మొక్కులను తీర్చుకుంటారు. గ్రామంలో మొదటగా షిడే ఏర్పాటు చేసి దానికి ప్రజలు పూలతో అలంకరించి తొట్లెను షిడేకు కట్టి తమ కోరికలు నెరవేర్చాలని ఆది మల్లన్న ను తలుచుకుంటారు. జాతరలో మొదటి రోజు భాగంగా 23 , 24 తేదీల్లో సోమవారం గ్రామంలో స్వామివారి శావ ఊరేగింపు చేస్తారు. 25వ తేదీన మంగళవారం స్వామివారి ఉత్సవ విగ్రహాలకు గంగా స్నానం చేయించి గ్రామానికి తీసుకువస్తారు.26వ తేదీన గ్రామంలో షిడే ను ముస్తాబు చేసి గుట్టపైకి తీసుకువెళ్లి గుడి చుట్టూ రథాన్ని తిప్పడం జరుగుతుందన్నారు. 27న జాతర 28వ తేదీన గ్రామస్తులందరూ ఆదిమల్లన్న కు నైవేద్యాలు సమర్పించి మొక్కులను తీర్చుకుంటారు. అదే రోజు రాత్రి నాగవెల్లి అగ్నిగుండం మళ్ళీ శావా ఊరేగింపు చేస్తారు. ఇట్టి కార్యక్రమాలు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి జాతరలో పిల్లలు పెద్దలు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారు.

# సాధ్యమైనంత త్వరగా పెండిరగ్ కేసులు క్లియర్ చేయాలి

**- బోధన్ డివిజన్ పోలీస్ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్**

**- పోక్సో, గ్రేవ్ కేసులలో త్వరితగతిన ఇన్వేస్టిగేషన్ పూర్తి చేయాలి**

**సూర్య బోధన్**

బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం బోధన్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఈ దిగువ విషయాలు క్షుణ్ణంగా చర్చించారు.బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్ష సమావేశంలో పెండిరగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పెండిరగ్ కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ పెండిరగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పెండిరగ్లో ఉన్న (అండర్ ఇన్వేస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్, నాన్ గేవ్ కేసులలో ఇన్వేస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతీకేసులలో క్వాలిటీ ఇన్వేస్టిగేషన్తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జ్షీటు వరకు ప్రతివిషయాన్ని కూలంకుశంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అని అన్నారు. పోక్సో, గ్రేవ్ కేసులలో త్వరితగతిన ఇన్వేస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జ్షీటు దాఖాలు చేయాలి అన్నారు. ప్రతీ అధికారికి సి.సి.టి.ఎన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఇన్వేస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంటు తెలిసి ఉండాలన్నారు .దీర్ఘకాలంగా పెండిరగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, పెండిరగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా ఉన్న పెండిరగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం




వలన కేసుల సంఖ్య తగ్గించే విధంగా అన్ని స్థాయిల అధికారులు పనిచేయాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవం తమైన సేవలు అందజేస్తూ సత్వరన్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు.గ్రామ పోలీస్ అధికారులు (వి.పి.ఓ) ప్రతీ రోజు గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మమేకమవుతు నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాలలో సి.సి కెమెరాల ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లయితే 1930 కాల్ చేసి లేదా ఎన్.సి.ఆర్.పి ఇంకా పోర్టల్ యందు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లుగా గుర్తించి సైన్ బోర్డులను ఏర్పాటు చేయించాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతుఉండే లింక్ రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ వేయించడం రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధంగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే స్టేట్ హైవే అథారిటి ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రతీ రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకన్ డ్రైవ్ నిర్వహించి, ఓవర్ స్పీడ్, త్రిబల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుటలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అన్నారు.విజిబుల్ పోలిసింగ్ , పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని , బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని దొంగతనాలు జరగకుండా పాతనేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు.అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమరవాణ క్రయవిక్రయాల పైన, జూదం, పి.డి.యస్. రైస్ అక్రమ రవాణలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రిపిటెడుగా ఇలాంటి నేరాలకు పాల్పడేవారిపై పిడి యాక్టు కోసం పంపాలని ఆదేశాలు జరిచేశారు.ఈ సందర్భంగా బోధన్ ఎ.సి.పి పి. శ్రీనివాస్ , బోధన్ ఎస్.హెచ్.ఓ వి. వెంకట్ నారాయణ, సి.ఐ రుద్రూర్ కృష్ణ , ఎస్.ఐ లు మచ్చేందేర్ (బోధన్ రూరల్), రమ (ఎడపల్లి), చంద్ర మోహన్ (రెంజల్), సునీల్ (కోటగిరి), సాయన్న (రుద్రూర్) ఎ. ఎస్. ఐ రామరాజు (వర్ని), సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ రమేష్ (ఇంచార్జి) తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ లో సందడి చేసిన ప్రముఖ యాంకర్ రష్మీ గౌతమ్

**సూర్య ఇందూరు**



నిజామాబాద్ నగరంలోని బోర్గాం (పి) లో శుక్రవారం రియన్స్ కాలేజ్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్, రియాన్స్ మేకప్ అకాడమీ ఇన్స్టిట్యూట్ లను నిజామాబాద్ అర్బన్, రూరల్ ఎమ్మెల్యే లు దన్ పాల్ సూర్యనారాయణ తో పాటు,భూపతి రెడ్డి లు హాజరై ప్రారంభించారు. అలాగే నూడా చైర్మన్ కేశ వేణు,మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ లు లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫ్ ఎట్రాక్షన్ గా ప్రముఖ టాలీవుడ్ యాంకర్ రష్మీ గౌతమ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆమెను చూసి ఊరుత్తలుగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తమ అనుకున్న కలలుకనే చదువుతోపాటు, హెూటల్ మేనేజ్మెంట్ ఆఫ్ కోర్సుల్లో అనేక అవకాశాలు ఉన్నాయని ఆమె అన్నారు. హెూటల్ మేనేజ్మెంట్ కోర్సుల్లో విద్యార్థులు తమ ప్రతిభ కనబరిస్తే దేశ విదేశాలలో ఉన్న హెూటల్లో చేఫ్ లుగా రాణించవచ్చని ఆమె అన్నారు. అలాగే ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సుల్లో నిజామాబాద్ లో మొట్టమొదటిసారిగా ప్రారంభించడం నిజామాబాద్ వాసులు చేసుకున్న అదృష్టమని అన్నారు. మేకప్ డిజైనింగ్ కోర్సుల్లో అద్భుతమైన భవిష్యత్తు ఉందని ఒక్కసారి రానిస్తే తాము ఇక వెనక్కి చూసేదే ఉండదని ఆమె అన్నారు. చదువుతోపాటు, ఇలాంటి రంగాల్లో రాణించి వెళ్లకుండా తమ తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని ఆమె అన్నారు. మేకప్ డిజైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ మహేందర్ గ్రామీణ స్థాయిలో ఉండే విద్యార్థినీ విద్యార్థులకు హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులలో,మేకప్ డిజైనింగ్ కోర్సులలో మంచి శిక్షణను అందించి ఈ హెూటల్ మేనేజ్మెంట్ కాలేజ్, మేకప్ డిజైనింగ్ కోర్సులలో ఇక్కడ చదివే విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థాయిలో స్థిరపడాలని ఆమె ఆకాంక్షించారు.

## సీసీ కెమెరాలతో నేరాలు కట్టడి

**- ఎస్సై తిరుపతి**

**సూర్య- నవీపేట్**



గ్రామాలను సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉంటుందని ఎస్ఐ తిరుపతి అన్నారు. మండల ంలో గల ఫకీరాబాద్ గ్రామంలో శుక్రవారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని స్థానిక ఎస్సై తిరుపతి గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సీసీ కెమెరాల వల్ల భద్రత పరిమాణాలు మెరుగుపడతాయని అన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు నివారణకు రోడ్డు ప్రమాదాలలో వాహనా లు గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడ తాయని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం కాబట్టి గ్రామంలో గల ప్రధాన కూడలిలలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వ్యాపారస్తులు సీసీ కెమెరాల ఏర్పాటు కొరకు సహకరిస్తే నేరాలు, దొంగత నాలు అరికట్టేందుకు పోలీసులకు సులభతరం అవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మోహన్ రెడ్డి, పీసీ శ్రీనివాస్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీధర్ బాబు లింగారెడ్డి ప్రశాంత్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగిసిన " గ్రంథాలయ "వారోత్సవాలు

**సూర్య కామారెడ్డి టౌన్**




జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు ముగింపు కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల, కామారెడ్డి లో శుక్రవారం ఘనంగా నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.కిష్టయ్య మాట్లాడుతూ రాములు, మానస, శ్రీవల్లి, రాజశ్రీ, శారద, రాజేందర్, డాక్టర్. రాజ గంభీరావు,స్వాతి , వెన్నెల, బాలాజీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల పేదల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల్లో విశేష స్పందన తెచ్చుకుంటున్నాయి. గతంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లేదా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పొందాలంటే కార్యాలయాలు, నాయకుల ఇళ్ల చుట్టూ తిరగాల్సి వచ్చేదని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. అయితే ప్రభుత్వ మార్పుతో వ్యవస్థ పూర్తిగా మారిందని, లబ్ధిదారుల ఇంటి వద్దకే చెక్కులు అందుతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు గురువారం రాజంపేట మండలంలోని పలు గ్రామాల్లో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక నాయకులు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఎటువంటి దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రజలకు చెక్కులు చేరడం పట్ల స్థానికులు ప్రభుత్వ తీరును ప్రశంసించారు. "మునుపు ఒక పని కోసం చేతులు కాలిపోయేవి ఇప్పుడు నాయకులే ఇంటికి వచ్చి చెక్కులు అందిస్తున్నారు" అంటూ పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సల్మాన్, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు వినోద్, మండల జనరల్ సెక్రటరీ బాలరాజ్, సన్జీవ్ రెడ్డి, సహాదేవ్, భీమరి శ్యామయ్య, స్వామి యాదవ్, శేర్ సింగ్, గ్రామ నాయకులు శశికాంత్, చౌదరి రాజు, అనిల్ గౌడ్, సిద్దిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ట్రై సైకిల్స్ అందించిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**-వికలాంగులకు సొంత నిధులతో చంద్రన్న భరోసా తో ట్రై సైకిళ్ల పంపిణీ చేసిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి.**

**సూర్య కామారెడ్డి టౌన్**



శుక్రవారం రోజున కామారెడ్డి పట్టణంలోని కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో వికలాంగులకు చంద్రన్న భరోసా ఉచిత ట్రై సైకిల్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఇస్రోజివాడి గ్రామానికి చెందిన, కడారి లింగం, కామారెడ్డి హరిజనవాడకు చెందిన రాజు వీర్ సింగ్,36 వార్డ్ కి చెందిన కుమ్మరి సుమలత, వికలాంగులకు పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో,మాజీ మున్సిపల్ చైర్మన్,మామిళ్ళ అంజయ్య, నిమ్మ విజయ్ రెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్లు, ఊర్దొండ రవి, జూలూరి సుధాకర్, చాట్ల వంశీ, పంపరి శ్రీనివాస్,పిడుగు మమత సాయిబాబా, శంకర్ రావు,గడ్డమీది మహేష్, మామిల్ల రమేష్, సబ్బాని హరికృష్ణ, రంగ రమేష్, నవీన్, యూత్ నాయకులు, ఇమ్రాన్, బల్ల శ్రీనివాస్, కిరణ్, నర్సుల మహేష్, మున్నా, శశి, గౌస్, శ్రీకాంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా టీజీపీఈఈఓఏ కమిటీ ఎన్నిక

**సూర్య ఇందూరు**



తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నిజామాబాద్ డివిజన్ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమాన్ని కామారెడ్డి డీపీఈఓ కార్యాలయంలో నిర్వహించారు. పీఅండ్ఐ సీహెచ్. విలాస్ కుమార్ ఎన్నికల అధికారిగా, పరిశీలకులుగా వ్యవహరించారు. అధ్యక్షులుగా ఆర్మూర్ పీ అండ్ ఈఐ ఎస్ హెచ్ ఓ ఎ.అంజిత్ రావు,జనరల్ సెక్రటరీగా కామారెడ్డి పీ అండ్ ఎస్ఐ ఎస్ హెచ్ ఓ ఎం.విక్రమ్ కుమార్,అసోసియేట్ ప్రెసిడెంట్ గా నిజామాబాద్ పీ అండ్ ఎస్ఐ,ఎస్ హెచ్ ఓ ఎ.గంగాధర్, వైస్ ప్రెసిడెంట్ గా బోధన్ పీ అండ్ ఈఐ, ఎస్ హెచ్ ఓ భాస్కరరావు, కోశాధికారిగా ఆర్మూర్ పీ అండ్ ఎస్ఐ,ఎస్ హెచ్ ఓ జె.ప్రమోద్ చైతన్య,ఆర్గనైజింగ్ సెక్రటరీగా నిజామాబాద్ పీ అండ్ ఎస్ఐ,ఎస్ హెచ్ ఓ మల్లేష్, జాయింట్ సెక్రటరీగా నిజామాబాద్ పీ అండ్ ఈఐ,ఏసీ,ఎన్ ఫోర్స్ మెంట్ ఎ. వెంకటేష్ లను ఎన్నుకున్నారు. ఈసీ మెంబర్లుగా బాన్సువాడ పీ అండ్ ఈఐ,ఎస్ హెచ్ ఓ బి.దిలీప్,దోమకొండ పీ అండ్ ఈఐ,ఎస్ హెచ్ఓ మధుసూదన్ రావు,బాన్సువాడ పీ అండ్ ఈ ఎస్ఐ,ఎస్ హెచ్ ఓ తేజస్విని, కామారెడ్డి పీ అండ్ ఈఎస్ఐ, డీటీఎఫ్ శరత్ లను ఎన్నుకున్నారు.

# ఎస్ హెచ్ ఓ లు ప్రతి గ్రామాన్ని సందర్శించాలి

## - సోషల్ మీడియాలో అసత్య ప్రచారంపై నిఘా పెట్టాలి...
## - స్థానిక ఎన్నికలపై పకడ్బందీ నిఘా ఉంచాలి రాజేష్ చంద్ర
## - పోలీస్ శాఖ నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**

పోలీస్ స్టేషన్ల లో ఎస్ హెచ్ ఓలు ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామ సమస్యలపై అవగాహన పెంచుకోవాలని విలేజ్ పోలీస్ ఆఫీసర్లను అప్రమత్తంగా ఉంచి సత్వర సమాచారం సేకరించాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర సూచించారు. పెండింగ్ లో ఉన్న కేసుల గురించి డిఎస్పి, సిఐ, ఎస్ఐలను అడిగి కేసు ఫైల్స్ ను పరిశీలించారు. ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తు చేసి, బాధితులకు అండగా నిలవాలన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారుల నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలనీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించడంతో పాటు సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోజూ గ్రామాలను సందర్శించి, రోడ్డు భద్రత, సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనీ గ్రేవ్ కేసుల్లో ఎస్ ఓ పి ప్రకారం నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరపాలని తద్వారా బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో పాటు విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని, లాంగ్-పెండింగ్ కేసుల చేధనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించాలని




ఎస్పి అదికారులకు సూచించారు. చిన్న ఘటనకైనా సమాచారం వచ్చే విధంగా గ్రామస్థులతో బలమైన సంబంధాలు ఏర్పాటు చేసుకొనేలా సిబ్బందికి తరచూ తెలియజేయాలి. రౌడీ షీటర్స్, సస్పెక్ట్ ల కదలిక పై నిఘా ఉంచి, తరుచూ చెక్ చేయాలని అన్నారు. బ్లూకోల్ట్స్ నైట్ పెట్రోలింగ్ సిబ్బంది పాపిలోన్ డివైస్ లను వినియోగిస్తూ అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్స్ సేకరించాలన్నారు. విమెన్ సేఫ్టీ, రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్లైన్ మోసాల గురించి ప్రజలకు నిరంతరం అవగాహన కలిపిస్తూ వారిని చైతన్య పరచలాని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మద్యం సేవించి వాహనాలను రాష్‌గా నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని ఎస్పీ సూచించారు, శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం తగదు అని స్పష్టం చేశారు. డయల్ 100 ద్వారా కాల్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు అండగా నిలవాలని డీజీపీ నిన్న జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పోలీసులు పార్థీ గ్యాంగులను పట్టుకోవడంలో చూపిన చురుకుదనాన్ని ప్రత్యేకంగా అభినందించారని ఎస్పీ తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా, ఫ్రీ %ఙ% ఫెయిర్ ఎన్నికల నిర్వహణే లక్ష్యం.ప్రతి పోలీస్ అధికారి గ్రామాల పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి.చెడు ప్రవర్తన గల వారిపై బైండోవర్ చర్యలు తీసుకోవాలి.పోలీసులు ప్రజలతో మమేకమై సమాచారం సేకరించి, ఎన్నికల వాతావరణాన్ని భద్రంగా ఉంచాల్సిన అవసరం ఉంది అని జిల్లా ఎస్పీ అన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్, డీఎస్పీలు శ్రీనివాసరావు, విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మదూసుధన్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మురళి, పిసిఆర్ ఇన్స్పెక్టర్ నరేష్, సిసియస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# హెూంగార్డుల ఆరోగ్యం ఆర్థిక భద్రత కోసం ఆరోగ్య భీమా

## - అదనపు డి. సి. పి (ఎ. ఆర్) వెల్లడి - చిన్న అనారోగ్య సమస్యలు కూడా పెద్ద భారంగా మారకుండా భీమా అవసరం
## - హెూంగార్డుల సంక్షేమంపై ప్రత్యేక సమీక్షా సమావేశం - యాక్సిస్ బ్యాంక్‌తో ఆరోగ్య బీమా అవగాహన కార్యక్రమం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు నేడు నిజామాబాదు జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అదనపు డి. సి. పి (ఎ. ఆర్ ) కె. రామచంద్ర రావు హెూంగార్డుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య బీమా పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ హెల్త్ ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరంగా చెప్పగా, పోలీసు కుటుంబాల ఆరోగ్య భద్రతను బలోపేతం చేసే మార్గాలపై సి. ఎచ్. శ్రావణ్ గారు ప్రతిపాదనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు డి.సి.పి ( ఎ.ఆర్ ) మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో అత్యంత ముఖ్య భూమిక పోషించే హెూంగార్డులు ఆరోగ్యంగా, ఆర్థికంగా భద్రంగా ఉండటం మా మొదటి బాధ్యత. సేవలో నిమగ్నమయ్యే సమయంలో ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చినా, ఆరోగ్య భీమా మీకు రక్షణ కవచంలా నిలుస్తుంది. చిన్న సమస్యలు పెద్ద భారం కాకుండా ముందుగానే భీమా తీసుకోవడం ద్వారా కుటుంబాల భవిష్యత్తు పదిలమవుతుంది. మీ ఆరోగ్యం %-% మీ కుటుంబ ఆనందం. అందరికీ పూర్తి అవగాహనతో, నిర్భయంగా ఆరోగ్య భీమా తీసుకొని భద్రతను పెంపొందించుకోవాలని అదనపు డి.సి.పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ హెచ్. సతీష్ ( హెూమ్ గార్డ్స్ ), శేఖర్ బాబు (ఎమ్.టి.ఓ ) , కె. శ్రీనివాస్ ( అడ్మిన్ ) , తిరుపతి ( వెల్ఫేర్ ), కార్పొరేట్ శాలరీ మేనేజర్ సి. వెంకటేష్ , బ్యాంక్ అధికారులు , హెూంగార్డ్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.





# మధ్యాహ్న భోజన నిర్వహణ తీరును పరిశీలించిన అధికారులు

## - నాసిరకం సరుకులను వాడితే కఠిన చర్యలు - ఆహార భద్రత అధికారిణి సునీత

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

విస్తృత తనిఖీలలో భాగంగా జిల్లాలోని ఎడ్పల్లి మండలంలో ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పనితీరును పరిశీలించారు. జిల్లా ఆహార భద్రత అధికారిణి సునీత ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. గురువారం జిల్లా ఆహార భద్రత అధికారిణి టి.సునీత, ఆహార భద్రత అధికారిణి జి.నవిత ఎడ్పల్లి మండ లం, జానకంపేటలోని ప్రధానమంత్రి జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ లలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. తనిఖీ సమయం లో, వంటవారికి సరైన పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తప్పని సరిగా ముడి పదార్థాల కొనుగోలు బిల్లులను కలిగి ఉండాలనీ మధ్యాహ్నం భోజన ఏజెన్సీ వారికి సూచనలు ఇచ్చారు.. నాసి రకము ముడిపదార్థాలను ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మధ్యాహ్న భోజనఏజెన్సీ ని హెచ్చరించారు.



# డిసెంబర్ 1న ముదిరాజుల భారీ నిరసన

## - జాతీయ రహదారుల దిగ్బంధం
## - బీసీ ఏ గ్రూప్ లో చేర్చకుంటే ఆందోళన ఉధృతం

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

డిసెంబర్ 1న కామారెడ్డి జిల్లాలోని రెండు జాతీయ రహదారులను ముదిరాజులు దిగ్బంధం చేస్తున్నారని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూపాల్ విజయానంద్, ప్రధాన కార్యదర్శి బొక్కల వేణు, కోశాధికారి లీగల్ అడ్వైజర్ ఎం రవీందర్, ఉపాధ్యక్షులు గోపాల్ తెలిపారు. కామారెడ్డి లో వారు విలేకరులతో మాట్లాడారు. ముదిరాజు లను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డీ గ్రూప్ నుండి ఏ గ్రూపులో చేర్చుతామని ఎన్నికల హామీ ఇచ్చిందని ఇప్పటివరకు రెండేళ్లు గడుస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోలేదని బీసీ ఏ గ్రూపులో చేర్చాలని కోరుతూ డిసెంబర్ ఒకటిన కామారెడ్డి జిల్లాలోని రెండు జాతీయ రహదారులను దిగ్బంధం చేస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు పేర్కొన్నారు. ముదిరాజులను బీసీ ఏ గ్రూపులో చేర్చకుంటే రిజర్వేషన్లు కల్పించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కామారెడ్డి జిల్లాలో రెండు జాతీయ రహదారులను డిసెంబర్ ఒకటిన ముట్టడించి చేసి రవాణా వ్యవస్థను దేశవ్యాప్తంగా రవాణా వ్యవస్థ స్తంభిస్తామని తెలిపారు.50 లక్షల మంది ముదిరాజులు జాతీయ రహదారులపై నిలిచి నిరసన తెలుపుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీసీఏ గ్రూపులో చేర్చే హామీ అమలు చేయకుంటె దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా రవాణా రాకపోకలను స్తంభింప చేస్తామని ముదిరాజులు నిరసన వ్యక్తం చేస్తారని వారు తెలిపారు. ముదిరాజు లను బీసీఏ గ్రూపులో చేర్చుకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని వివిధ రూపాల్లో ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తామని కామారెడ్డి జిల్లా రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు విజయానంద్ వేణు రవీందర్ గోపాల్ తెలిపారు.

# ఆరోగ్యకరమైన జీవితం కోసం యోగా అవసరం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం ప్రత్యేక యోగా శిక్షణ శిబిరాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపల్ రఘు తెలిపారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు ప్రశాంత్-సంధ్యలు విద్యార్థులకు యోగాసనాలు నేర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా వల్ల విద్యార్థులు ఆరోగ్యంతో పాటు శారీరకంగా దృఢంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కిషన్, ఉపన్యాసకులు వెంకటేశం,చంద్రపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా మోహిని ఖాద్రి జన్మదిన వేడుకలు

**సూర్యలింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయ వాది మోహిని ఖాద్రి జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలోని కదిరి ఫామ్ హౌస్ లో అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మైనారిటీ నాయకుడు మహమ్మద్ వాహబ్ మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి మండల ప్రజల అభిమానాన్ని గెలుచుకున్న మోహిని ఖాద్రి జన్మదిన వేడుకలను అభిమానులు,మైనార్టీ యువకుల మధ్య నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.అతనిని అతని కుటుంబ సభ్యులను అల్లా సల్లంగా చూడాలన్నారు.అనంతరం మండల ప్రజలకు అన్న ధాన కార్యక్రమం ఏర్పాటు చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.మైనార్టీ నాయకులు మోహిద్, నహీం,షాదుల్లా,గులాం,యూసుఫ్, నాయకులు నారా గౌడ్,జొన్నల రాజు,శంకర్ గౌడ్,నగేష్,అట్టెం శ్రీను, సుప్పాల రాజు,గుండ బాల్ కిషన్,శేఖర్, మైనార్టీ యువకులు,మోహిని ఖాద్రి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే గేటును ఢీకొట్టి వెళ్లిన వాహనదారుడిపై కేసు

**సూర్య బోధన్**

బోధన్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద గురువారం ఉదయం రాయలసీమ ఎక్స్‌ప్రెస్ నిజామా బాద్ నుండి బోధన్ వస్తున్న సమయంలో రైల్వే సిబ్బంది గేటు వేశారు. ఓ వాహనదారుడు ఆపకుండా గేటు కింద నుంచి వెళ్లడంతో గేటు డ్యామేజ్ అయ్యింది. గేటు మ్యాన్ రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. రైల్వే సిఐ సుబ్బారెడ్డి రైల్వే గేటును పరిశీలించారు. గేటు డ్యామేజ్ అవ్వడానికి కారకుడ్కైన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు వెల్లడిరచారు.

# రోడ్లను బాగు చేయాలంటూ బీఆర్ఎస్ ధర్నా

**- మానకొండూరు రోడ్లు యమలోకానికి దార్లు - బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు: జివి రామకృష్ణారావు**



**సూర్య - మానకొండూర్ :**
మానకొండూరు మండలంలో అధ్వానంగా ఉన్న రోడ్లన్నీ బాగు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మానకొండూరు పల్లె మీద వరంగల్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రోడ్లన్నీ వెంటనే బాగు చేయాలని లేదంటే రాజీనామా చేయాలని నినదించారు. మానకొండూరు పోలీసులు చేరుకొని రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను విరమింప చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు పాల్గొని మాట్లాడారు. రోడ్ల పనులు వెంటనే చేపట్టాలని, లేనిపక్షంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మానకొండూరు మండలంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయిన రోడ్లు వేయడం లేదని, మరమ్మతులు చేపట్టడం లేదని ఆరోపించారు. రోడ్లు గుంతల మయం కావడంతో ప్రమాదాలు తరచూ జరుగుతూ ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, గాయపడి వికలాంగులుగా మారుతున్నారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కవ్వంపల్లి సత్యనారాయణ పాదయాత్ర చేపట్టి రోడ్లపై విమర్శలు చేశారని, ఇప్పుడు అదే రోడ్ల విషయాన్ని తాము ఎమ్మెల్యే కవ్వంపల్లిని ప్రశ్నిస్తున్నామని అన్నారు. వెంటనే రోడ్లు వేయించాలని లేనిపక్షంలో ఎమ్మెల్యే పదవికి కవ్వంపల్లి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తా రోకో కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ నాయకులు గడ్డం నాగరాజు, రామంచ గోపాల్ రెడ్డి, శాత రాజ్ యాదగిరి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, పారునంది కిషన్, పిట్టల మధు, దేవ సతీష్ రెడ్డి,ఉండింటి శాంసన్,ఈశ్వర్ రెడ్డి,ఎడ్ల సతీష్, అడప శ్రీనివాస్, గుర్రం కిరణ్ గౌడ్, అనిల్,రమేష్,సందీప్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిక్కనూర్ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా తునికి ప్రత్యూష

**సూర్య- బిక్కనూర్ 04**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా డిసెంబర్ లో నిర్వహించే సర్పంచ్ ఎన్నికల బరిలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తునికి ప్రత్యూషను పార్టీ వర్గాలు ఎంపిక చేసినట్లు సమాచారం. సర్పంచ్ ఎన్నికలు పాత పద్ధతిలోనే నిర్వహిస్తుండడంతో ఒకవేళ బీసీ మహిళకు అవకాశం దక్కితే ప్రత్యూష పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. అధికార కాంగ్రెస్ పార్టీకి దీటుగా పోటీనిచ్చే అవకాశం ఉండడంతో పాటు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆశీస్సులు పుష్కలంగా ఉండడంతో సర్పంచ్ గా బరిలోకి దిగాలని యోచిస్తుంది. పట్టణ తాజా మాజీ సర్పంచ్ తునికి వేణు సతీమణి కావడంతో పాటు గ్రాడ్యుయేట్ పూర్తిన ఆమెకు పట్టణ సమస్యలపై పూర్తి అవగాహన ఉండడం కలిసొచ్చే అంశం. అలాగే ప్రత్యూష గతంలో ఏబీవీపీ జిల్లా నాయకురాలుగా పనిచేశారు. ప్రస్తుతం కేజీవిపి పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా బోధిస్తున్నారు. అలాగే పట్టణంలో అధిక సంఖ్యలో ఉన్న ఎస్సీ ఓటర్లు ఆమె వైపు మొగ్గుచూపే అవకాశం ఉండడంతో ప్రత్యూష విజయం ఖాయమని పార్టీ నమ్మకంతో ఉన్నట్లు చెబుతున్నారు. ఒకవేళ రిజర్వేషన్ బీసీ జనరల్ గా కేటాయించిన తునికి ప్రత్యూష పేరును పార్టీ ఫైనల్ చేయనున్నట్లు సమాచారం.. ఇప్పటికే సర్పంచ్ అభ్యర్థిగా చాప కింద నీరుల ఆమె భర్త మాజీ సర్పంచ్ తునికి వేణు, అతని అనుచరులు ప్రచారాన్ని ప్రారంభించారు. ఏది ఏమైనా మరో వారం రోజుల్లో పార్టీ అభ్యర్థిపై క్లారిటీ రానుంది

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల పేదల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల్లో విశేష స్పందన తెచ్చుకుంటున్నాయి. గతంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లేదా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పొందాలంటే కార్యాలయాలు, నాయకుల ఇళ్ల చుట్టూ తిరగాల్సి వచ్చేదని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. అయితే ప్రభుత్వ మార్పుతో వ్యవస్థ పూర్తిగా మారిందని, లబ్ధిదారుల ఇంటి వద్దకే చెక్కులు అందుతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు గురువారం రాజంపేట మండలంలోని పలు గ్రామాల్లో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక నాయకులు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఎటువంటి దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రజలకు చెక్కులు చేరడం పట్ల స్థానికులు ప్రభుత్వ తీరును ప్రశంసించారు. “మునుపు ఒక పని కోసం చేతులు కాలిపోయేవి%ా% ఇప్పుడు నాయకులే ఇంటికి వచ్చి చెక్కులు అందిస్తున్నారు” అంటూ పలువురు హర్షం వ్యక్తం చేశారు. అధ్యక్షులు సల్మాన్, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు వినోద్, మండల సీనియర్ నాయకులు జనరల్ సెక్రటరీ శంకరిగారి బాలరాజ్,సంజీవ రెడ్డి, సహాదేవ్,భీమరి శ్యామయ్య, స్వామి యాదవ్,షేర్ సింగ్, సట్టిగారి రవి, నర్సింలు, తుల రవి, లక్ష్మన్, నారాయణ, శ్రీధర్, బలెందర్, ప్రభాకర్, బీరయ్య,గ్రామాల అధ్యక్షులు శశికాంత్, చౌదరి రాజు, అనిల్ గౌడ్, సిద్దిరాం రెడ్డి, పూర్ణ చందర్, యూత్ అధ్యక్షులు భాస్కర్, మహేష్, డాకాగౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన మద్యం షాపులు స్థల మార్పిడి కొరకు ఎమ్మెల్యేకు వినతిపత్రం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మద్యం దుకాణాల స్థల మార్పిడి కొరకు కామారెడ్డి ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన దోమకొండ యువకులు. కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న మద్యం షాపులపై గ్రామస్తులు అభ్యంతరం చేశారు. కాబట్టి దోమకొండ గ్రామంలోని మద్యం దుకాణాలు ప్రస్తుతం ఉన్న స్థలం వద్ద గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . ఉన్న మద్యం షాపులు స్థలం వద్ద ప్రజలకు ప్రయాణికులకు ఎలాంటి రక్షణ లేదు, గతంలో ఈ రెండు మద్యం షాపుల వద్ద జరిగిన సంఘటనలు అధికారులకు తెలిసి కూడా కూడలి వద్ద ఉన్న జనావాసాల మధ్యన గ్రామ ప్రజలు ప్రయాణించి చోట పర్మిషన్లు ఇవ్వడం జరిగింది. ఈ కూడలి వద్ద గ్రామ మహిళలు, కాలేజీ విద్యార్థులు,స్కూల్ పిల్లలు ఆర్టీసీ బస్సులలో, ఆటోలలో, స్కూల్ బస్సులలో, ప్రయాణిస్తుంటారు ఈ మద్యం షాపుల వలన వాహన రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ ప్రమాదాలకు గురిచేస్తున్నాయి . కావున ఈమద్య షాపులను జనావాసాలు లేని చోట ప్రజలకు అంతరాయం కలిగించని చోట ఊరి చివరన ఏర్పాటు చేయించేలా చూడాలని కోరుతున్నాము ఈ యొక్క విజ్ఞప్తి పత్రాన్ని దోమకొండ అధికారులైన ఎమ్మార్వో మరియు ఎక్సైజ్ సీఐ కామారెడ్డి ప్రజావాణి కలెక్టరేట్లో వినతి పత్రం ఇవ్వడం కూడా అందజేయడం జరిగింది ప్రభుత్వ అధికారులు సానుకూల స్పందన కనిపించక పోవడంతో. దోమకొండ యువత కామారెడ్డి శాసనసభ్యుల దృష్టికి తీసుకు తీసుకువచ్చారు. ఈ విజ్ఞప్తి పత్రాన్ని అందజేస్తూ విషయం పై కనీసం మీరైనా సానుకూలంగా దోమకొండ గ్రామంలో మద్యం షాప్ స్థలం మార్పు చేయాలని స్పందిస్తారని కోరుతూ ధన్యవాదాలు తెలుపుతునము. ఈ కార్యక్రమంలో వేణుమాధవ్, రాగుల నరేష్ గౌడ్, రాహుల్, ఎర్ర వెంకటేష్, రావుల శ్రావణ్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో గల శ్రీ శివ పంచాయతన పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ, శిఖరయంత్ర ప్రతిష్ట, శాంతి కళ్యాణ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు శుక్రవారం గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షబంధనం, రుతిక్ త్వరణం, అలాగే శనివారం గోపూజ, యాగశాల ప్రవేశం, ద్వార తోరణ ధ్వజ కుంభపూజ, అగ్ని ప్రతిష్టాపన తోపాటు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అలాగే చివరి రోజు ఆదివారం ధ్వజస్తంభ శిఖరయంత్ర ప్రతిష్ట, శాంతి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకుడు రాఘవాచార్యులు తెలిపారు. అదే రోజు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ ప్రధాన అర్చకుడు రాఘవాచార్యులు, ఆలయ నిర్వహణ కమిటి కోరారు.

## అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రి తుమ్మలకు కౌశిక్ రెడ్డి వినతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరుతూ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావును హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం మంత్రి తుమ్మలను ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి, నియోజకవర్గ అభివృద్ధి అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పూర్తి చేయడానికి తగిన బడ్జెట్ వెంటనే కేటాయి ంచాల్సిన అవసరం ఉందని మంత్రికి వివరించారు. ఇల్లంతకుంట మండలంలో భారీ వర్షాలతో రాచపల్లి నుండి బూజునూర్ గ్రామం వెళ్లే రోడ్డు, నాగంపేట నుండి రాచపల్లి వెళ్లే రోడ్డు, రాచపల్లి బ్రిడ్జ కూడా పూర్తి స్థాయిలో కుంగిపోయిందని, వెంటనే వీటికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రధాన రహదారులు, కల్వల ప్రాజెక్ట్ నిర్మాణం, శాశ్వత మౌలిక వసతులు, హుజురాబాద్ స్కూల్ గ్రౌండ్ కీలక ప్రాజెక్టులు నిలిచిపోయా యని, హుజురాబాద్ సమగ్ర అభివృద్ధి కోసం కనీసం వెయ్యి కోట్ల నిధు లను మంజూరు చేసి, అనుమతులు పొందిన పనులతో పాటు పెండింగ్ పనులను పూర్తి చేయడానికి సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్య ర్థలను మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించి అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఆర్డీఓకు వినతిపత్రం

**- జర్నలిస్టుల పెండింగ్ సమస్యల పరిష్కరించాలి**

**సూర్య కరీంనగర్**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి (ఆర్డీఓ)కి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు ఈ సందర్భంగా కోరారు. జర్నలిస్టుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్న ఫెడరేషన్ నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తరచూ తీసుకెళ్తున్న ప్రధాన సమస్యలను ఆర్డీఓ దృష్టికి తెచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్‌లోని 1,000 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించడంపై కృతజ్ఞతలు తెలిపారు. అయితే, సుప్రీంకోర్టు తీర్పు కారణంగా సమస్య మళ్లీ మొదటికొచ్చిన నేపథ్యంలో, కొత్త విధానాన్ని తీసుకువచ్చి, హైదరాబాద్‌తో పాటు మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నివాసం లేని జర్నలిస్టులకు శాశ్వత ప్రాతిపదికన ఇండ్లు/ఇండ్ల స్థలాలను కేటాయించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఏడాదిన్నర కాలంగా సుమారు 25 వేల అక్రిడిటేషన్లు స్టిక్కర్లతో నడుస్తున్నాయని, పర్మినెంట్ కార్డులు లేకపోవడంతో విధుల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి, కొత్త కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న దాదాపు 40 వేల హెల్త్ కార్డులు కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎందుకూ పనికి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేయనున్న కొత్త హెల్త్ స్కీమ్ విధానాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని, దీనికి సంబంధించిన కంట్రిబ్యూషన్‌ను మాత్రం ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ వినతిపత్రాన్ని అందజేసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొమ్మర తిరుపతి, జిల్లా నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, రమణ, భాస్కర్, మధు, రమేష్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

